


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 19 జనవరి 2025 6 పేజీలు




## పిల్లలు స్కూల్లో

# సార్లు టూర్లో




- పాఠశాల ప్రారంభమైన పత్తాలేని టీచర్లు
- విహారయాత్ర పేరుతో పాఠశాలకు డుమ్మా
- అనుమతి లేకున్నా విహారయాత్రలు

**సూర్య ముప్కాల్**

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటిం చడం ఆనవాయితీ దాంతో భాగంగా విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు ఉపాధ్యాయులు తీసుకెళ్తారు ఇంతవరకు బాగుంది కానీ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ ఇంకా విజ్ఞాన విహార యాత్రల పేరుతో ఉపాధ్యాయులు టూర్ లో ఉండడం చర్చనీ యాంశం అవుతుంది ముప్కాల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యా యులు ఈనెల 10వ తేదీన విజ్ఞాన విహార యాత్ర పేరుతో ఎలాంటి ఉన్నతాధి కారుల అనుమతి లేకుండా వెళ్లారు కానీ పాఠశాల సెలవులు ముగిసిన విహార యాత్రను ముగించుకోకుండా ఇంకా యాత్రలోనే కొనసాగడం దీనిపై స్థానికులు (మిగతా 2లో)

## దాశరథి శతజయంతిని

# ఘనంగా నిర్వహించాలి

- హైదరాబాద్ లో ప్రధాన కూడలిలో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ సాయుధ పోరాటానికి జవసత్వాలు నింపిన ప్రజాకవి, పీడనపై అగ్నిధారను కురిపించిన కలం యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. హైదరాబాద్ లోని ఒక ప్రముఖ కూడలిలో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించుకోవాలని కోరారు. దాశరథి జన్మించిన మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో స్మృతి వనం ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న దాశరథి గ్రంథాలయానికి ప్రభుత్వం నూతన భవనం నిర్మించాలని ప్రతిపాదించారు. దాశరథి సమగ్ర సాహిత్యాన్ని ప్రభుత్వమే ముద్రించి లైబ్రెరీలలో ఉంచడంతో పాటు అందరికీ అందుబాటులోకి తేవాలని సూచిం చారు.దాశరథి శతజయంతి ఉత్సవాలను ప్రభుత్వం పక్షాన అధికారికంగా సంవత్సరం పొడవునా నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించి ఉన్నదని, కానీ ఆ దిశగా పెద్దగా కార్యక్రమాలు జరిగిన దాఖలాలు లేవని ఎండగట్టారు. దాశరథి శత జయంతి సంవత్సరం సందర్భంగా సంవత్సరం పొడవునా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా జరపాలని, శతజయంతి ఉత్సవాల ముగింపు వేడుకలను ప్రభుత్వం పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పెద్ద ఎత్తున జరపాలని పేర్కొన్నారు.దాశరథిని కారాగారంలో ఉంచిన నిజామాబాద్ జిల్లా పాత జైలును ఇప్పటికే తాను కొంత నిధులను వెచ్చించి దాశరథి స్మారక ప్రాంగణం ఏర్పాటుకు (మిగతా 2లో)

## వైద్య సేవలు అందించడంలో

# డాక్టర్స్ చిత్తశుద్ధితో పని చేయాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ (మిగతా 2లో)



# ఆటలతో శరీర దృఢత్వం..

## జిల్లా జడ్జి సునీత కుంచాల..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



పనివిధానంలో పడి ఆట,పాటలకు దూరం అయిన పరిస్థితుల బయటపడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.ఆటలతో శారీరక,మానసిక పునరుత్తేజానికి వీలు కలిగి శరీరదృఢత్వం చేకూరుతు ందని ఆమె తెలిపారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాలలో భాగంగా న్యాయ వాదులు,న్యాయమూర్తుల క్రీడాక్రార్యక్రమాలను నిజామాబాద్ పాలిటెక్నిక్ గ్రౌండ్ లో శనివారం మొదటి రోజు న న్యాయవాదుల క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఏదొఒక పనిచేసి అలసిపోతాడని క్రీడలతో అలసటను,శారీరక శ్రమను మరిచి (మిగతా 2లో)

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలి



- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య - నవీపేట్**

మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్ లో శనివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ (మిగతా 2లో)

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన షబ్బీర్ అలీ

**సూర్య రాజంపేట**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ?60,000 ను రాజంపేటకు చెందిన ఎల్.కంటి నితిన్ గౌడ్కు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంకం కృష్ణారావు, మాజీ సొసైటీ చైర్మన్ కాటికే బాలాజీ, NUSI మండల అధ్యక్షుడు జామిల్, మైనారిటీ నాయకులు రైమత్, ఆదాం, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు స్కూల్లో - సార్లు టూర్లో

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుంది. మార్చిలో పదవ తరగతి పరీక్షలు ఉన్నప్పటికీ పది పది రోజులు పదో తరగతి విద్యార్థులకు టూర్ల పేరుతో తీసుకెళ్లడం సమంజసం కాదని స్థానికులు వాపోతున్నారు పదవ తరగతి సిలబస్ పూర్తి చేయాల్సిన సమయం చాలా తక్కువగా ఉన్నందున విద్యార్థులను విహారయాత్రల పేరుతో విద్యకు దూరం చేయడం సరైనది కాదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**విద్యా శాఖ చర్యలపై ఆశలు**

విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆశిస్తున్నారు. పాఠశాల స్థాయిలో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, ఉపాధ్యాయులపై అనుచిత చర్యల పునరావృతం చెందకుండా చర్యలు తీసుకోవడం అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ సంఘటన ఉపాధ్యాయుల బాధ్యతపూర్వక వైఖరిపై ప్రశ్నల్ని లేవనెత్తుతోంది. విద్యారంగంలో నిబద్ధతను పెంచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం అని అభిప్రాయ పడుతున్నారు.

**నాకు ఎలాంటి సంబంధం లేదు**

- ఎం. ఈ. ఓ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు తనకు ఇలాంటి సంబంధం లేదని తాను వారు విహారయాత్రకు వెళ్లిన సంగతి తెలుసు కానీ దానికి అనుమతినిచ్చే పవర్ తన దగ్గర లేదని తెలిపారు.

**ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు**

- డీఈ ఓ

జిల్లా ఉన్నత పాఠశాల ముప్కాల్ విహారయాత్రకు వెళ్లిన సంగతి తెలుసు కానీ దానికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయుడిదే అని తెలిపారు .

**మేము పాఠశాలల్లోనే వున్నాము**

- ప్రధానోపాధ్యాయుడు

తాము విహారయాత్రకి వెళ్లిన మాట నిజమే అని ప్రస్తుతం తాను స్కూల్ ముందరే ఉన్నానని అబద్ధం చెప్పి తమకు డీఈ ఓ అనుమతి వుంది కనుకనే వెళ్ళామని చెప్పటం జరిగింది

# వైద్య సేవలు అందించడంలో డాక్టర్స్ చిత్తశుద్ధితో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది. అర్బన్ నియోజకవర్గంలో ఉన్న ఏడు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు ప్రజలకు కావలిసిన చికిత్స, మందులు అందించాలని సూచించారు. అర్బన్ లో బస్తీ దవాఖానాల తీరు పైన ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు. డాక్టర్స్, సిబ్బంది ఉన్నప్పటికీ దావఖనకు వచ్చే రోగులను పట్టించుకోవడం లేదని, మందులు ఇవ్వకుండా రికార్డులో మాత్రం లెక్కలు అధికంగా ఉండటం పై మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో ఓ బస్తీ దవాఖాన తనిఖీ చేసిన అంశాలను గుర్తు చేసారు అటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని %ణవీడనూ% ను ఆదేశించారు. ప్రైమరి, బస్తీ దావఖానా సెంటర్ల డాక్టర్స్ చిత్త శుద్ధితో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు,పేదలకు అందాల్సిన వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలియజేసారు. DM&HO రాజశ్రీ ప్రైమరి హెల్త్ సెంటర్ లో టాయిలెట్స్ మౌలిక సౌకర్యాల ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడం జరిగింది, స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ DM&HO అంజన, DSO డా. నాగరాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర కట్టడాలను ప్రజలే సంరక్షించాలి

**- ఓ ఏస్.డి**

**సూర్య బాల్కొండ**

బాల్కొండ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పూర్వపు చరిత్ర కట్టడాలను ప్రజలే సంరక్షించాలని తెలంగాణ రాష్ట్ర జ్యోతి రావు పూలే ప్రగతి భవన్ వైస్ చైర్మన్ జి.చెన్నరెడ్డి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ రవి ప్రతాప్ చావ్లా శుక్రవారం రోజు ప్రగతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో "అల్ల కొండ ఊరు ఉద్భవం – ఐదు ఆలయాలకు ప్రసిద్ధి"చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.వ ంరుగున పడిపోతున్న పూర్వ అల్ల కొండ చరిత్రని నేటి బాల బాలికలకు యువతి యువకులకు మానవ జీవన విజ్ఞాన వికాసానికి పూర్వ చరిత్రల ం అవసర మని,పూర్వ చరిత్రను పుస్తక రూపంలో నేటి తరానికి పుస్తక రచయిత చరిత్రను 2 లక్షల 65 వెలతో ముద్రించి ఇవ్వడం ఆనంద దాయయకమని,పూర్వం అల్ల కొండ దేశంలోనే "రెండో రాజధానిగా" పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ఇదే విషయాని.మద్రాసు సుప్రీంకోర్టు ప్లీడరు అయి నటువంటి ఏనుగుల వీరస్వామి "కాశీయాత్ర "ను 1780- 1836 లో పర్యటన చేస్తూ ఆయన వ్రాసిన డైరీ లో హైదరాబాద్ పట్టణం నుండి బిక్కవోలు, రతాల రామారెడ్డి, నుండి డిచ్పల్లి, ఆరమూరు నుండి అల్లకొండ వరకు పాద యాత్ర గా 1830 లో జూన్ 26



నుండి 29 వరకు అల్లకొ%శీ%డ లోనే ఉన్నారని,అల్లకొండ ప్రాంత%శీ% లో వ్యవ సాయ పద్ధతులు,ఈ ప్రాంత సంపద ఇతర ప్రాంతాలకు ఎగుమతులు ఉండేవని ఆయన పుస్తకంలో వివరించారని అన్నారు.కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయని, అలాగే గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశంలోని చుక్కలు రాలుతాయని అలాగే సృష్టి లో కవులు రచయితలు ఉన్నంతకాలం కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచిపోతాయని అన్నారు."పుట్టడం గొప్ప కాదు – సమాజానికి ఏం చేశవనేదే గొప్ప" జీవితంలో ఎంత సంపాదించావ నేది కాదు – సమాజానికి ఏం చేశావనేది గొప్పా ఈ రెండు సిద్ధాంతాలు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ వారి ఇచ్చిన లేఖ ప్రకారం ఖిల్లా అంతర్గత భూములు 39 ఏకరాల 17 గుంటలు ఉండాలి, ప్రస్తుతం ఖిల్లా భూముల తో పాటు పూర్వం ఖిల్లా చుట్టూ ఉండే కందకం (నాల) కందకాలు మొత్తం మట్టితో పూడ్చి వేసి భవంతులు నిర్మించారని గత తెలంగాన ప్రభుత్వ హయంలో జరిగిందనీ, ఖిల్లా కందకాలు 75లి/లి కబ్జాలకు గురైంది.మిగిలిన 25లి/లి కందకం ఖిల్లా ఉత్తర భాగంలో "శైదా ఘోరీ" ముందర ఉంది.ఖిల్లా కు సంబంధించిన భవ%శీ%తులు ఖిల్లా ముఖ ద్వారాలు ఆరు ఉండేది వాటిలో నాల్గింటిని భూకబ్జా దారులు కూల్చివేశారనీ ఇప్పుడు మిగిలింది (02) రెండు ముఖ ద్వారాలు మాత్రమే మిగిలాయి ఇవి కూడా కూల్చే అవకాశం ఎక్కువగా ఉందనీ ఇదే విషయాన్ని 5-3-2024 రోజున ముఖ్య మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో వివరించానని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఖిల్లలో మిగిలిన భవ%శీ%తులను మరమ్మతులు చేసి అల్లకొండ ఖిల్ల నీ పర్యాటక కేంద్రంగా గుర్తించాలని వివరించానని ఆయన తెలియజేసారు.ఈ రోజు జరిగిన కార్యక్రమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బి.ఆర్ నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి సహాయ కార్యదర్శి సంతోష్ కుమార్, డి.పవన్ పాటు సభ్యులు రామన్ చిన్నయ్య తది తర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆటలతో శరీరదృఢత్వం..

(మొదటి పేజీ తరువాయి)

నూతనోత్తేజాన్ని చేకూర్చు కుంటా దని ఆమె పేర్కొన్నారు. న్యాయవాదులు, న్యాయ మూర్తులు వారివారి వృత్తులలో ఎంతో ఒత్తిడికి లోనవుతారని, ఆటలతో అవన్నీ దూరం అవుతాయని అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ డెబ్బై ఐదవ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రకాల క్రీడలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే వెలుసుబాటు క్రీడాపోటీలతో బయటపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జి హరి కుమార్, బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్,క్రీడల కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్ ,న్యాయవాదులు మానిక్ రాజు,కవిత రెడ్డి,ఎర్రం విగ్నేష్,రణదీశ్,రవి ప్రసాద్, తుకారాం,తదితరులు పాల్గొన్నారు..

**క్రికెట్ పోటీలలో విజేత ప్రెసిడెంట్ లెవెన్..**

మొత్తం నాలుగు జట్లు పాల్గొనగా ఎ టీం మొత్తం పదిహేను ఓవర్లకు 133 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన బి టీం 14ఓవర్లలోనే 134 పరుగులు చేసి విజయం సాధించింది. సి టీం మొదట బ్యాటింగ్ చేసి 8 వికెట్లు నష్టపోయి 152 పరుగులు చేసింది.తరువాత బ్యాటింగ్ చేసిన డి టీం 151 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలయ్యారు. ఫైనల్ కు చేరిన ఎ టీం, సి టీం చేరుకొన్నాయి.జగన్ మోహన్ గౌడ్ నాయకత్వంలోని ఎ టీం మొత్తం15 ఓవర్లకు రెండు వికెట్లు నష్టపోయి 187 పరుగులు చేసింది.తరువాత బ్యాటింగ్ దిగిన తులసి దాస్ కెప్టెన్సీ లోని సి టీం 15 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 183 పరుగులు మాత్రమే చేసి ఎ టీం చేతిలో ఓటమిపాలుఅయింది.

# దాశరథి శతజయంతిని ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులు చేపట్టామని, దానిని అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం నుండి కూడా పూనుకొని మరిన్ని ఏర్పాట్లు, మరమ్మత్తులు చేసి ప్రముఖ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరారు. మహాకవి దాశరథి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని తెలంగాణ తొలి ప్రభుత్వం 2015 నుంచి దాశరథి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ వచ్చిందని గుర్తు చేశారు. దాంతో పాటు "దాశరథి సాహితీ పురస్కారం"ను ఏర్పాటు చేసి రవీంద్ర భారతి వేదికగా సన్మానించి రూ. 1,01,116 నగదును అందిస్తూ రావడం జరిగిందని చెప్పారు. అలాగే మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని ఆడిటోరియంకు దాశరథి ఆడిటోరియంగా పేరు పెట్టడంతో పాటు ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు వారి కుమారుడికి గత తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడం జరిగిందని వివరించారు. "తెలం గాణ విముక్తి పోరులో ప్రజల పక్షాన నిలవడమే కాక అనేక రచనా ప్రక్రియలలో సాహితీ సృష్టి చేసిన సృజనకారులు. ఈ నేల అస్మితను ఆకాశ మంత ఎత్తున నిలిపిన ఆ మహనీయుని శత జయంతి ఉత్సవాలు తెలం గాణ తన మూలాలను నెమరువేసుకునే చారిత్రక సందర్భం. దాశరథి గారి స్ఫూర్తిని ముందుతరాలకు చాటే దిశగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తమరిని సవినయంగా కోరుతున్నాను." అని స్పష్టం చేశారు. కవిత్వం, నాటికలు, కథలు, యాత్రా చరిత్ర వంటి ప్రక్రియలతో తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన మహాకవి దాశరథి అని కొనియాడారు. అద్భుతమైన సినిమా పాటల రచయితగా జేజేలందుకున్న తెలంగాణ బిడ్డ దాశరథి కృష్ణమాచార్య అని, ఆయన శత జయంతి తెలంగాణ ప్రజలందరికీ పెద్ద పండుగ. ఈ శత జయంతి సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించడం ప్రభుత్వం విద్యుక్త ధర్మమని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలుసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్, వార్డు సభ్యుల స్థానాలను అధిక సంఖ్యలో కైవసం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళుతుందని గత ప్రభుత్వం చేసిన అస్థిరత పాలన వలన జరిగిన నష్టాన్ని సైతం పూడుస్తూ అభివృద్ధి దిశగా వెళుతున్న వైనాన్ని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లి స్థానిక సంస్థల్లో ఘన విజయాన్ని సాధించాలని కోరారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు రాక..

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకై రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక సాంస్కృతిక కళల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పర్యటించనున్నారు. ముందుగా జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి జిల్లాల అధికారులతో రైతు భరోసా స్కీం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైన సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ భరోసా సెంటర్ ను ప్రారంభించనున్నారు.అలాగే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోల్ హనుమాన్ రిజర్వాయర్ వద్ద నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ ఆఫీస్ ప్రారంభం,. వరదలు తుఫాన్ల నీటి కాలువల నిర్మాణం,, మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమృత్ పథకంలో భాగంగా 380 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**సూర్య మాక్లూర్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భరత్,విఠల్, ప్రసాద్, సాయిబాబా, బాబీ,తదితరులు పాల్గొన్నారు.



# గత రెండు నెలల నుండి కార్మికుల వేతనాలు ఇవ్వడం లేదని ధర్నా

### - కలెక్టర్ ఏ ఓకు వినతి పత్రం

**సూర్య కామారెడ్డి**

AITUC అనుబంధ సంఘం. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం . కామారెడ్డి జిల్లా పరిపాలన అధికారి. సహిద్ అహ్మద్ మసూర్ బాన్సువాడ ఎల్లారెడ్డి జిల్లాలో నటువంటి మండల ఆస్పత్రులు రెండు నెలలు వేతనాలు ఎల్లారెడ్డి బాన్సువాడ నాలుగు నెలలు వేతనాలు ఇవ్వాలని జిల్లా అధికారికి ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రధానంగా బాన్సాడ ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రాల్లో నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనేక రకాల సంబంధించిన పనులు నిర్వహిస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు పనిభారంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది. అదేవిధంగా కార్మికులకు నాలుగు నెలల వేతనం లేక ఇల్లు కిరాయి నిత్యవసర సరుకులు స్కూల్ ఫీజులు ఆరోగ్య పరిస్థితి అనేక రకాలైనటువంటి పొదుపు సంఘాలు గ్రూపులు లాంటివి డబ్బులు తీసుకుని కార్మికులు అనేక ఇబ్బందులకు పాల్పడుతున్నారు వేతనాలు ఇవ్వమని స్థానిక



డాక్టర్లను అడుగుతే కాంట్రాక్టర్లకు తెలియజేయడం జరిగింది కాంట్రాక్టర్లు మాకు ఆరు నెలలుగా బిల్స్ ప్రభుత్వం ఇవ్వలేదని కార్మికులకు మేము ఇవ్వలేమని చేతులెత్తేస్తున్నారు ఇప్పటికైనా కాంట్రాక్టర్ల పైన సబ్ కాంట్రాక్టర్ల పైన ప్రభుత్వం చర్య తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ గా డిమాండ్ చేస్తా ఉన్నాం 60 జీవ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న 15, 600 కార్మికులకు 11000 పి ఎఫ్ ఈ ఎస్ ఐ 3600 అదనంగా జిల్లాలు కాంట్రాక్టర్లకు ఒక కార్మికుని 1000 రూపాయలు దోపిడి గురవుతున్నాయి అదేవిధంగా హాజరుకాని సమయానికి రాని పైసలు కూడా కట్ చేయడం జరుగుతుంది ఇలాంటి దోపిడీ చేసి కార్మికులకు కనీసం ఒప్పంద మైనటువంటి 11,000 కూడా సరిగా ఇస్తలేని పరిస్థితి జిల్లాలో ఉంది ఇప్పటికైనా రాష్ట్ర వైద్యాధి విధాన పరిషత్ అధికారి రాష్ట్ర వైద్య శాఖ అధికారులు మంత్రులు వారిపై చర్య తీసుకోవాలని పెరిగిన ధరలు కనుగుణంగా సుప్రీంకోర్టు జీవ ప్రకారం కనీస వేతనం మనిషి బతకడానికి 21 ఇవ్వాలి లని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం అన్న లేనియెడల జనవరి అనగా ఈనెల 27 28 నుండి ఆసుపత్రుల ముందు నిర్వాధిక సమ్మె నిర్వహిస్తామని జిల్లా అధికారులకు తెలియడం జరిగింది ఇప్పటికైనా బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని అదేవిధంగా ప్రతి కార్మికునికి కార్మికురాలకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కాంట్రాక్టర్ కట్టాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్న ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.. ఎల్ దశరథ్. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షురాలు కే రేణుక, మరియు కార్మికులు గంగారం కాశి రావు సురేఖ సాయి బాబా కళ్యాణి సంగీత శారద పోషవ్వ మహేందర్ సాయిలు సాయిబాబా గంగారం ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభించిన - అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇందూర్ లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారులి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు విద్యార్థుల్లో దేశభక్తి శారీరక,మానసిక దృఢత్వం పెంపొందించే విదంగా మహనీయుల జయంతి సందర్భంగా ఖేలో భారత్ పేరు తో విద్యార్థి పరిషత్ క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినదనీయం అన్నారు. విద్యార్థులు, యువతరం నేడు మారకద్రవ్యలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందని మారకద్రవ్యల మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్ల నుండి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేల క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విదంగా జాతీయ పునర్నిర్మానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### డి.ఎస్.పి శ్రీనివాసులు చేతుల మీదుగా

## సహా చట్టం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరన

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సబ్ డివిజనల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎస్ సలీం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శనివారం డీఎస్పీ శ్రీనివాస్ విష్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి డివిజన్లో చాలావరకు గ్రామాలలో అవగాహన సదస్సులు, వివిధ చట్టాల పైన అవగాహన, కల్పించి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం కామారెడ్డి జిల్లా సలహాదార్లు షేక్ మదర్ భాష కామారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ లింగమయ్య, మోహన్ రెడ్డి, లింగంపేట్ మండల్ వైస్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత

**సూర్య కామారెడ్డి**



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆద్వర్యంలో హైదరాబాదులో ఏర్పాటు చేసిన బిసి మేదావుల సదస్సులో తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం బీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లను బిసిలకు కేటాయించాలని , ఉద్యోగులకు సీ.పి.యస్. విధానాన్ని తొలగించి ఓ.పి.యస్. తీసుకురావాలని ఉద్యోగులకు ఓ.పీ.యస్. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, 317 జి.ఓ. భాదిత ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి బీసీ కమిషన్, మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత కామారెడ్డి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చింతల శంకర్ అఖిల పక్ష ప్రజా ప్రతినిధులు ఉద్యోగ ఉపాధ్యాయ న్యాయవాదులు డాక్టర్లు వివిధ పార్టీల ప్రతినిధుల కుల సంఘాల బాధ్యులు ప్రజా సంఘాల నేతలు సమాజ సేవకులు మీడియా ప్రతినిధులు మహిళా యువజన విద్యార్థి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

### - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ పిలుపు

**సూర్య మోర్తాడ్**



రష్యా విప్లవ నాయకుడు, కమ్యూనిస్టు రాజకీయవేత్త, లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి జి. కిషన్ పిలుపునిచ్చారు. శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన సభ నిర్వహించే సందర్భం గురించి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈనెల 21న ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు లెనిన్ 100 వ వర్ధంతి ముగింపు సభ కొనసాగుతున్నట్లు తెలిపారు. లెనిన్ శత వర్ధంతి సభను విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దర్శన్ సింగ్, శ్రీనివాస్, భూమన్న, బాదల్ సింగ్, డాక్టర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళి

### - సీనియర్ టిడిపి నాయకులు మాణిక్య రెడ్డి

**సూర్య కామారెడ్డి**



కామాడి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసిందని ఎన్టీఆర్ ప్రజలకు ఎంతో సేవ చేశారని వారి తర్వాత చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చేశారని ఈ మధ్యలో చంద్రబాబునాయుడు ని కలిశానని అతి త్వరలో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుందనిప్రతి ముఖ్య పట్టణాల్లో మండలాలలో తెలుగుదేశానికి పూర్వవైభాన్ని తేవడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని మీడియాతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు. సీనియర్ నాయకులు దొడ్ల మల్లేష్ కాసిం వలి మహ్మద్ జూనియర్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మణికంఠ గోవిందరాజు సాకలి రాజయ్య దేమే కమ్మరి రాజు పాల్గొన్నారు.

## బోధన్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**సూర్య, బోధన్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ నందమూరి తారక రామారావు అభిమాని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు మరియు కార్యక్రమం అనంతరం భోజనాలు ఎప్పుడు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, శరత్ రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదాలి

**సూర్య ఇందూర్**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నందున ఈ నెల 20వ తేదీ సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. తిరిగి జనవరి 27వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలకేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పది (10)చెక్కులు పంపిణీ చేసారు సిఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మంజురి చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాల్కొండ ఇచార్జ్ ముత్యాల సునీల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో బాల్కొండ టౌన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, మైనారిటీ మండల ప్రెసిడెంట్ షేఖ్ జవిద్, మొహమ్మద్ యూనుస్, కుంద రపు శ్రీనివాస్,షేఖ్ వహాబ్,పిట్లా దయాకర్,చట్ల నరేష్, సయ్యద్ మజ్హర్, రవి,అన్వర్,వెంకటేష్,సయ్యద్ రియాజ్, పురోషత్తం, రియాజ్, అశోక్, గంగా ధర్, పద్మా రావు,రాజేశ్వర్,శ్రీవేర్ధన్,నల్ల గంగు,తులసి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూముల సర్వే

**సూర్య,లింగంపేట్**



అర్హులైన రైతులకు రైతు భరోసా అందించేందుకు శనివారం సాగు యోగ్యం కాని భూములను సర్వే చేస్తున్నట్లు లింగంపేట్ మండల వ్యవసాయ అది, కారి అనిల్ కుమార్ తెలిపారు.లింగంపేట్ మండలంలోని కన్నాపూర్, కొండాపూర్, కొర్పోల్, శెట్పల్లి,పర్మమల్ల గ్రామాలలో రెవిన్యూ,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు బృందాలుగా ఏర్పడి సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

# ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి నియోజకవర్గంలోని పేద ప్రజలకు అనా రోగ్యం పాలై ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతు న్నటువంటి నిరుపేదలకు వరమైన సీఎంఆర్ఎఫ్ శనివారం నాడు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%)26 చెక్కులను దాదాపు ఒక కోటి 60 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ఈరోజు దాదాపు 26 మందికి సీఎం సహాయ



నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఎల్ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారు. సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు.. జనవరి 26 తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుకైలాష్ శ్రీనివాసరావు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి కౌన్సిలర్లు అంజాద్, షేరు, కన్నయ్య,తిరుమల్ గౌడ్, బోని శ్రీనివాస్, జమీల్ అహ్మద్, గు డుగుల శ్రీనివాసరావు, గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్కపత్ని గంగాధర్, ఘాజి, పీఏ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



మండల ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులును, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాటా ్లడుతూ మండలంలో నేరాల అదుపు నకు యువత సహకరించాలని, ప్రతి ఒక్కరి సహకారంతో నేరాలను అదుపు చేయవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆరుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.

**సూర్య ఎల్లారెడ్డి**

మండల కేంద్రంలోని ఎర్రమన్ను కుచ్చ కు చెందిన భాజా దాదాయ్య ఇంటి పక్కనే వున్న టేకు కాశిరాంకు చిన్న చిన్న విషయాల్లో గొడవలు జరుగుతున్నాయ్ ఈనెల 17వ భాజ దాదయ్య తమ్ముని కొడుకైన రమేష్ గల్లీకి నీళ్లు రావడంలేదని బోరు వద్దకు వెల్లి పరిశీలిస్తుండగా కాశీరాం భార్య పోషవ్వ, రమేష్ ను ఇష్టం వచ్చినట్టు తిట్టడంతో ఎందుకు తిడుతుం ్నారని దాదయ్య తమ్ముని భార్య నాగమణి, శాంత ముగ్గురు పోచవ్వను అడుగుతుండగా కాశీరాం అతని భార్య పోషవ్వ అతని ఇద్దరు కొడుకులు రమేష్ , రాములు ,అతని కోడలైన అనిత, కూతురు సంధ్య ఆరుగురు కలిసి ముగ్గురిని కట్టెలతో ఇష్టం వచ్చినట్టు కొట్టి తిట్టినారని భాజా కిష్టయ ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు

## మానసిక వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య సేవలు..

**సూర్య రాజంపేట**



రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైకియాట్రిస్ట్ డా. జి. రమణ (%వీదీదీూ%, ఎండీ) ద్వారా మానసిక వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయి. మానసిక సమస్యలు, నిద్రలేమి, ఆల్కహాల్ లేదా స్మోకింగ్ అలవాట్లు, అకారణంగా మాట్లాడటం వంటి లక్షణాలతో బాధపడుతున్న దాదాపు 10 మంది రోగులను ఈ కార్యక్రమంలో పరీక్షించారు. రోగుల అవసరం మేరకు ఉచితంగా మందులు, కౌన్సిలింగ్ సేవలు అందించబడినాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, సూపర్వైజర్ మహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, సంతోష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**సూర్యలింగంపేట్**



బాధిత కుటుంబానికి లింగపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నార గౌడ్ శనివారం ఆర్థిక సహాయం అంద జేశారు. లింగం పేట్ మండలంలోని ముస్తాపూర్ తండాకు చెందిన సబావత్ మోహన్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసు కొని ముస్తాపూర్ తాండకి కాంగ్రెస్ నాయకులతో వెళ్లి కుటుంబాన్ని పరామ ర్శించారు.వీరి వెంట ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ జొన్నల రాజు,లింగంపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డి నేటర్ నగేష్, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ గౌడ్,డైరెక్టర్ పూల్ సింగ్,కాంగ్రెస్ నాయకులు సలీం,శివలాల్,అశోక్,తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్ష్య రాస్యత సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సూర్య కామారెడ్డి క్రైమ్**



సదాశివనగర్ మండలం కుప్పిరాల్ గ్రామం లో శనివారం సి ఎఫ్ ఎల్ (ఎస్ ఎస్ టి )స్వచ్ఛంద సేవ సంస్థ మరియు కెనరా బ్యాంక్ ఆధ్వ ర్యంలో గ్రామస్తులకు కేంద్ర ప్రభు త్వం బీమా పథకాలపై బ్యాంకు సేవలపై సైబర్ మోసాలపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్బిఐ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏఎస్సై గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ గ్రామ మాజీ సర్పంచ్ మేరుగు సాయిరెడ్డి,ఉప సర్పంచ్ సంజీవ్ గౌడ్,కా రోబార్ భూపాల్ రెడ్డి, వార్డు మెంబర్లు కోఆప్షన్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీకాల ప్రాముఖ్యతపై అవగాహన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని పొందుర్తి సబ్ సెంటర్ తల మద్లలో విలేజ్ లో ఇమ్యూని ైజేషన్ ప్రోగ్రామ్ పనితీరును శనివారం సూపర్వైజర్ మంజూర్ గంగామణి పరిశీలించారు. వ్యాక్సిన్ వైల్స్ను తగు డేట్ టైమ్ ప్రకారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలకు సంబంధి ంచిన టీకాలు సమయానికి ఇవ్వడం ఎంత ముఖ్యమో తల్లిదం్ర డులకు వివరించారు. టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య సంక్షేమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎం యాదమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూములను గుర్తిస్తున్న అధికారులు

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలో రైతు భరోసా సర్వేను శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించడానికి ప్రత్యేక సర్వే చేపట్టారు. ఇందులో ఇండ్ల కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీలు, వెంచర్స్, నాలాలు, కన్వెన్షన్ హాల్స్, పౌల్ట్రీ ఫార్మ్స్ మరియు రాళ్లు, రప్పలతో కూడిన సాగుకు పనికిరాని భూములపై అధ్యయనం చేశారు.సర్వే సమయంలో భూముల పూర్తి వివరాలను సేకరించి, పథకాలకు అర్హులైన వారి వివరాలను రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొని సర్వే నిర్వహణకు సంబంధించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో సంతోషి అగ్రికల్చర్ ఏ ఈ ఓ శిల్ప తదితరులు పాల్గొన్నారు...

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

**- జిల్లా అధ్యక్షుడు ఎండి ముజుబుద్దిన్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని కొట్టాల్ గ్రామంలో బడి బయట పిల్లలను ,బడి మధ్యలో మానేసిన పిల్లల సర్వే ను చేస్తున్నట్లు శనివారం తెలంగాణ టీచర్స్ యూనియన్. జిల్లా అధ్యక్షుడు ఎం.డి. ముజిబొద్దీన్, తెలిపారు ,సిఆర్పి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఇంటింటికి తిరుగుతూ బడి బయట ఉన్న పిల్లలను, బడి మానేసి పనులు చేస్తున్న చిన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించినట్లు తెలిపారు ఆమె మాట్లాడుతూ. వలస వెళ్ళిన కుటుంబము, గ్రామానికి తిరిగి రాగా, ఇద్దరు పిల్లలను గుర్తించినట్లు. వారిని పాఠశాలలో చదివించాలని కుటుంబ పెద్దలకు నచ్చజెప్పి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ సంఘాలలో మహిళలను చేర్పించిన ఐకెపి సిబ్బంది

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని పెద్దయిపల్లి గ్రామంలో కొత్త మహిళలను సంగంలో చేర్చడం జరిగింది. శ్రీశక్తి సంగంలో 10 మంది, అన్నపూర్ణ సంగంలో మరో 10 మందిని నూతనంగా సభ్యులుగా చేర్చారు. శివాయిపల్లి గ్రామంలో కూడా 10 మందిని అయ్యప్ప సంగంలో సభ్యులుగా చేర్చారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, రమేష్, వీఓ అధ్యక్షులు వీఓఏలు అన్నపూర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.



## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కామారెడ్డి జిల్లా కాలమాణిని-2025 ఆవిష్కరణ..

**సూర్య రాజంపేట**



మహమ్మద్ అలీ షబ్బీర్ (బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారులు) తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం కామారెడ్డి జిల్లా కాలమాణిని-2025 ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ప్రభుత్వము ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పనిచేసి కామారెడ్డి జిల్లాను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేయాలని కోరినారు. అదే విధంగా సంఘ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గెజిటెడ్ అధికారుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ దేవేందర్, కార్యదర్శి శ్రీ సాయి రెడ్డి, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి శ్రీ భూమయ్య, రాజా లింగం, సంతోషి, మోనికా, శ్రీ రమేష్, డాక్టర్ నిజాం, మోహన్, జాలిగామా శ్రీనివాస్ సంఘ కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ రెడ్డి, నాయకులు పాలుగోన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

**- యం ఈ వో వెంకటేశం.**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో శనివారం నిర్వహించిన నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసాయని ఎల్లారెడ్డి ఎంఈఓ . వెంకటేశం తెలిపారు. జీవధాన్ హై స్కూల్ సెంటర్ కోడ్ 01,240 మంది విద్యార్థులకు గాను 166 మంది విద్యార్థులు హాజరైనారని ,74 మంది విద్యార్థులు హాజరు కాలేరని , జీవధాన్ హై స్కూల్ సెంటర్ కోడ్ 02, 227 మంది విద్యార్థులకు గాను 158 మంది విద్యార్థులు హాజరై, 69 మంది విద్యార్థులు హాజరు కాలేరని మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు.

### కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లొల్లి

# రైతులు ఆగంమాగం...?

**- నేడు అడ్లూర్ ఎల్లారెడ్డి లో 8 వీలీన గ్రామాల రైతుల సమావేశం - పోరాటం దిశగా అడుగులు**

**- మాస్టర్ ప్లాన్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్న రైతులు**

**ఇండస్ట్రియల్,గ్రీన్ జోన్లలో మాస్టర్ ప్లాన్ ఎత్తివేయాలని రైతుల డిమాండ్.**

**యువరైతు శ్రీకాంత్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్షతో మొదలైన మాస్టర్ ప్లాన్ లొల్లి**

**ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను ఏం చేశారని ప్రశ్నిస్తున్న రైతులు**

సూర్య కామారెడ్డి
కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లొల్లి మళ్లీ మొదలైంది. ఎన్నికల ముందు గెలిస్తే ఇండస్ట్రియల్ గ్రీన్ జోన్లను రద్దు చేస్తామని హామీలు ఇచ్చిన నాయకులు, మాస్టర్ ప్లాన్ నే హస్తం గా చేసుకుని గెలిచిన నాయకులు ఇప్పుడు మౌనం వీడటంపై రైతులు కన్నెర చేశారు. ఓట్ల కోసమే రైతులను అస్త్రాలుగా వాడుకుంటున్నారని ఎమ్మెల్యేలపై ఘనంగా ఉన్నట్లు తెలుస్తుంది. మాస్టర్ ప్లాన్ లొల్లి మళ్లీ మొదలైంది. యువరైతు శ్రీకాంత్ రెడ్డి చేసిన ఆమరణ దీక్షతో 8 గ్రామాల రైతులు ఒకటయ్యారు. గతంలో ప్రభుత్వం పచ్చని పంట పొలాల్లో ఇండస్ట్రియల్ జోన్లను ఏర్పాటు చేసి రైతులు రోడ్డున పడే పరిస్థితి తీసుకొచ్చింది. అయితే అప్పటినుండి రైతులు ప్రభుత్వానికి తమ నిరసనలు తెలియజేస్తూనే వస్తున్నారు. నాడు మాస్టర్ ప్లాన్ ను కామారెడ్డి మున్సిపల్ తీర్మానంలో రద్దు చేసిన జీవో నుండి తీసివేయాలని రైతులు భీష్మించుకొని కూర్చున్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులను తక్షణమే జారీ చేయాలని రైతులు మొండిపట్టే పట్టారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడ మాస్టర్ ప్లాన్ వ్యవహారం కొలిక్కి రావడం లేదు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి నాడు రైతుల వెన్నంటే ఉండి ఉద్యమాన్ని నడిపించిన నేడు గెలిచాక మాస్టర్ ప్లాన్ పై ఊసేత్తకా పోవడంతో రమణ రెడ్డి గతంలో రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని అంత బూటకమేనానని రైతులు చర్చించుకుంటున్నారు. ఎన్నికలు అవి ఏడాది గడిసిపోతున్న కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రద్దు చేయకపోవడం అంటే పెద్ద ప్లానింగ్ ఏ మరి. నాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిజంసాగర్ చౌరస్తాలో తాము అధికారంలోకి వస్తే కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్ గ్రీన్ జోన్లను ఎత్తివేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినా ప్రభుత్వాలు స్పందించకపోవడంతో రైతులు భిక్షాటనలు, ధర్నాలు, రాస్తారోకలు, అరెస్టులు, వంటవార్పులు, ఆమరణ నిరాహార దీక్షలు, రోడ్లపై ముగ్గులు వేసిన ఫలితం లేకుండా పోయింది.

## ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభించిన - అర్బన్ ఎమ్మెల్యే

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇందూర్ లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారులి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు విద్యార్థుల్లో దేశభక్తి శారీరక,మానసిక ధృఢత్వం పెంపొందించే విదంగా మహనీయుల జయంతి సందర్భంగా ఖేలో భారత్ పేరు తో విద్యార్థి పరిషత్ క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినదనీయం అన్నారు. విద్యార్థులు, యువతరం నేడు మాదకద్రవ్యలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందని మాదకద్రవ్యల మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్ల నుండి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విదంగా జాతీయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### డి.ఎస్.పి శ్రీనివాసులు చేతుల మీదుగా సహ చట్టం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరణ

సూర్య ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి సబ్ డివిజనల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎస్ సలీం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శనివారం డీఎస్పీ శ్రీనివాస్ విష్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి డివిజన్లో చాలావరకు గ్రామాలలో అవగాహన సదస్సులు, వివిధ చట్టాల పైన అవగాహన, కల్పించి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం కామారెడ్డి జిల్లా సలహాదారు షేక్ మదర్ భాష కామారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ లింగమయ్య, మోహన్ రెడ్డి, లింగంపేట్ మండల్ వైస్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళి

### - సీనియర్ టిడిపి నాయకులు మాణిక్య రెడ్డి

సూర్య కామారెడ్డి
కామాడి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్ర హానికి 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసిందని ఎన్టీఆర్ ప్రజలకు ఎంతో సేవ చేశారని వారి తర్వాత చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చేశారని ఈ మధ్యలో చంద్రబాబునాయుడు ని కలిశానని అతి త్వరలో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుందనిప్రతి ముఖ్య పట్టణాల్లో మండలాలలో తెలుగుదేశానికి పూర్వవైభాన్ని తేవడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని మీడియాతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు. సీనియర్ నాయకులు దొడ్ల మల్లేష్ కాసిం వలి మహ్మద్ జూనియర్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మణికంఠ గోవిందరాజు సాకలి రాజయ్య దేమే కమ్మరి రాజు పాల్గొన్నారు.

### బోధన్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

సూర్య, బోధన్
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ నందమూరి తారక రామా రావు అభిమాని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు మరియు కార్యక్రమం అనంతరం భోజనాలు ఎప్పుడు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, శరత్ రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, తదితరులు ఉన్నారు.

### ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదాలి

సూర్య ఇందూర్
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నందున ఈ నెల 20వ తేదీ సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. తిరిగి జనవరి 27వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.



## మాదిగల ఐక్యత సభను విజయవంతం చేయాలి

సూర్య - నవీపేట్
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 వ తేదీన నిర్వహించే మాదిగల ఐక్యత సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా కళానేత కోఆర్డినేటర్ నల్ల మహేందర్ అన్నారు. మహేందర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ న్యాయమైన పోరాటానికి అనుకూలంగా అనేక కులాలు మద్దతు నిస్తున్నాయని ఫిబ్రవరి 7 వ తేదీన వెయ్యి గొంతుకలు లక్ష డప్పులతో హైదరాబాద్ లో నిర్వహించే ఐక్యత సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ఎస్సీ ఉపకులాలు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఫిబ్రవరి 7న జరిగే ఏబిసిడి వర్గీకరణ ఐక్యత సభను విజయవంతం చేసేందుకు నిజామాబాద్ లో ఈనెల 23 న నిర్వహించే సన్నాహక సమావేశం సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామానికి తిరిగి కళాకారులతో ఈరోజు రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారం రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ గారు హాజరవుతున్నారని మండలం నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సాయన్న, నవీన్, శిరీష్, సతీష్, లాలు, నర్సింలు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



### ఎల్లారెడ్డిలో జిల్లా పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు పద్మ దశరథం

సూర్య ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో స్థానిక పద్మశాలి భవన్ లో శనివారం పద్మ శాలి సంఘ అధ్యక్షుడు పద్మ దశరథం చేతుల మీదుగా పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సిరిగాద లక్ష్మీ నరసింహులు, మాట్లాడారు వారు మాట్లాడుతూ ఎల్లవేళలా పద్మశాలి సంఘం సంఘం అభివృద్ధిని కాంక్షించాలని కోరారు నిరుపేద పద్మశాలి లకు మన పద్మశాలి సంఘం తరఫున ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దేవ సాని పోశెట్టి డివిజన్ అధ్యక్షులు, బొమ్మల రాజయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు,, విద్య రవికుమార్, డాక్టర్ తమ్మల శ్యాం కుమార్, కిషన్, కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సూర్య బాల్కొండ
బాల్కొండ మండలకేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పది (10)చెక్కులు పంపిణీ చేసారు సిఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మంజూరి చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాల్కొండ ఇచార్జ్ ముత్యాల సునీల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమం లో బాల్కొండ టౌన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, మైనారిటీ మండల ప్రెసిడెంట్ షేఖ్ జవీద్, మొహమ్మద్ యూనుస్, కుండ రవు శ్రీనివాస్,షేఖ్ వహాబ్,పిట్లా దయాకర్,చట్ల నరేష్, సయ్యద్ ముజ్జర్, రవి,అన్వర్,వెంకటేష్,సయ్యద్ రియాజ్, పురోషత్తం, రియాజ్, అశోక్, గంగా ధర్, పద్మా రావు,రాజేశ్వర్,శ్రీవర్ధన్,నల్ల గంగు,తులసి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూముల సర్వే

సూర్య లింగంపేట్
అర్హులైన రైతులకు రైతు భరోసా అందించేందుకు శనివారం సాగు యోగ్యం కాని భూములను సర్వే చేస్తున్నట్లు లింగంపేట్ మండల వ్యవసాయ అది కారి అనిల్ కుమార్ తెలిపారు.లింగంపేట్ మండలంలోని కన్నాపూర్, కొండాపూర్, కోర్పోల్, శెట్పల్లి,పర్మల్ల గ్రామాలలో రెవిన్యూ,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు బృందాలుగా ఏర్పడి సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.